పట్టణంలోని కర్నల్ సంతోశ్‌బాబు చౌరస్తాలో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

## రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ

- ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 20 : జిల్లా కేంద్రంలో పెరుగుతున్న జనాభా రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ అధికారులను ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఈనాడు కార్యాలయ జంక్షన్, పీఎస్ సెంటర్, హెడ్ పోస్టాఫీస్ చౌరస్తా, కర్నల్ సంతోశ్‌బాబు చౌరస్తాతో పాటు ఇరత ముఖ్య కూడళ్లను బుధవారం రాత్రి ఆయన పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో క్రమంగా వాహనాల రద్దీ పెరుగుతున్నందున దానికి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, అధిక శబ్దాలు చేసే వాహనాల డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. షాపింగ్ ప్రాంతాలు, మార్కెట్ ప్రాంతాల్లో రద్దీని నియంత్రించి బాటసారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. తోపుడు బండ్లు, పండ్లు, కూరగాయలు తదితర వ్యాపారులు ఫుట్‌పాత్‌లు దాటి రోడ్లపైకి రావొద్దని పేర్కొన్నారు. ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డీఎస్పీ నాగభూషణం, ట్రాఫిక్ ఎస్ఐ నవీన్, సిబ్బంది ఉన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పునరుద్ధరణ

తాసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీపీఓ యాదయ్య

అర్వపల్లి, డిసెంబర్ 20 : సూర్యాపేట-జనగామ 365బి జాతీయ రహదారిపై అర్వపల్లి మండల కేంద్రంలో పది రోజులుగా సెంట్రల్ లైటింగ్ పని చేయడం లేదు. విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో మాట్లాడి లైటింగ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ఆదేశాలతో డీపీఓ యాదయ్య బుధవారం సెం ట్రల్ లైటింగ్‌ను పరిశీలించారు. తాసీల్దార్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి లైటింగ్ పునరుద్ధరణకు ఆదేశించారు. దాంతో లైటింగ్‌ను పునరుద్ధరించారు. తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీఓ సందీప్‌కుమార్, బైరబోయిన రామలింగయ్య, కృష్ణమూర్తి, బాలయ్య పాల్గొన్నారు

## విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు : ఎంఈఓ

నూతనకల్, డిసెంబర్ 20 : ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ రాములునాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని పెదనెమిల, దిర్శనపల్లి గ్రామాల్లోని పాఠశాలలను ఆయన సందర్శించి తరగతి గదుల్లో అధ్యాపకుల బోధన తీరును పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి అభ్యసన సామర్థ్యాలను పెంచాలని ఈ సందర్భంగా సూచించారు.


కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ) Syndicate
H.O. బెంగళూరు-560001
website:www.canarabank.com
కోదాడ శాఖ
ప్లాట్ నం. 19 నుండి 22, బ్లాక్ నం.4, భవానీ నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. పిన్-508206
ఫోన్: 08683-253900, మొబైల్ : 9440905460
ఇ-మెయిల్:cb13445@canarabank.com
IFSC కోడ్: CNRB0013445

వాహనం వేలం అమ్మకం ప్రకటన

దిగువ రుణగ్రహీత(లు) నుండి కెనరా బ్యాంక్, కోదాడ శాఖకు కాంట్రాక్చువల్ బకాయి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన /ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన వాహనం "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన బ్యాంక్ ఆవరణలో 22.01.2024న ఉ. 10.00 గం. నుండి సా. 4.00గం.వరకు లోన్ తిరిగి చెల్లించనట్లయితే బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు | వాహనం వివరణ | రిజిస్ట్రేషన్ నం. | రిజర్వు ధర | బయానా (రూ.లో) |
|---|---|---|---|---|---|
| 1 | కంపటి సందీప్ | TATA Zest BS IV కార్ | TS29T4200 | 1,25,000/- | 12,500/- |
| 2 | ఉప్పుల శ్యాంసుందర్ రెడ్డి | TATA Indigo BS III కార్ | TS05EK5999 | 1,00,000/- | 10,000/- |
| 3 | కాకర్ల వెంకటేశ్వర రావు | TATA Indigo ECS LX BS III | AP24AT9669 | 35,000/- | 3,500/- |

1. ఆఫర్ లెటర్‌తో పాటు సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి మరియు సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, కోదాడ శాఖ పేరున తీసిన DDని రిజర్వు ధరలో 10% బయానాను (గెలుపొందని బిడ్డర్లకు వాపసు చేయబడుతుంది) లేదా కెనరా బ్యాంక్, కోదాడ శాఖ (13445), ఖాతా నం.: 209272434, IFSC కోడ్: CNRB0013445 ఖాతా జమకు RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 19-01-2024న సా. 5.00గం.లోగా డిపాజిట్ చేయాలి 2. వేలం తేది & సమయం: శాఖ ఆవరణలో కోదాడ వద్ద 22.01.2024. 3. కొటేషన్ల దాఖలు కొరకు చివరి తేది: 19-01-2024న సా. 5.00 గం. వరకు. 4. గెలుపొందిన బిడ్డర్లు రిజర్వు ధరలో 25% (ఇది వరకే చెల్లించిన బయానా కలుపుకుని) గెలుపొందిన బిడ్డరుగా అతనిని/ఆమెను ప్రకటించిన వెంటనే మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. అమ్మకం ధర చెల్లించుటలో గెలుపొందిన బిడ్డరు విఫలమైతే, అతని డిపాజిట్ చేసిన మొత్తం ఎటువంటి నోటీసు లేకుండా బ్యాంక్ ద్వారా జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి అమ్మకానికి ఉంచబడుతుంది. 5. సీల్డు కొటేషన్లు దాఖలుకు ముందు వాహనం తనఖీ చేసుకొనుట మరియు తమకు తాము సంతృప్తి చెందుట కాగోరు బిడ్డర్ల బాధ్యత. 6. కాగోరు బిడ్డర్లు బిడ్ దరఖాస్తులతో సహా KYC డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. 7. ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్చుటకు అధీకృత అధికారి హక్కును కలిగి ఉన్నారు. 8.తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, కోదాడ శాఖ, తెలంగాణ. సంప్రదించు నం. 9844639683.

తేది: 21-12-2023 సం/- సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్, కోదాడ శాఖ



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
800 Sq.Yds (120x60 feet) East facing 30 feet Road, prime location, Near Nalgonda public school, సూర్యనగర్ కాలనీ, నల్లగొండ నందు కలదు. సంప్రః6303025110, 9888808442.
NLG-

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
Mahindra ALFA LC PLUS DIESEL BS VI- AP39 UA9815
Cell No. 7337351819
D.No.797, 1st Floor Bharath Reddy Complex, Main Road, Kodada, Suryapet (Dist.), 508206

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638


# పనులను నిర్లక్ష్యం చేస్తే బ్లాక్‌లిస్ట్‌లో పెడుతాం

- నాణ్యతలో రాజీ ఉండొద్దు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, డిసెంబర్ 20: మున్సిపాలిటీల్లోని పెండింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించే ఏజెన్సీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని, ఆ పనులను కొత్త ఏజెన్సీలతో చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి, పెండింగ్ పనులు, నిధుల లభ్యతపై అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో తాగునీరు, పారిశుధ్య పనులు, జంక్షన్లలో లైటింగ్‌లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీల్లోని జంక్షన్లలో లైటింగ్ ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తైన వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ దశల్లో ఉన్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడొద్దని చెప్పారు. పనులు నాణ్యత ప్రమాణాల కోసం తనిఖీలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని చెప్పారు. సీపీఓ వెంకటేశ్వర్లు, కమిషనర్లు రామానుజులరెడ్డి, వెంకటేశ్వర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాల నివారణకు పటిష్ట చర్యలు

మాదక ద్రవ్యాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చూడాలని అలాగే జిల్లా స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లో నార్కోటిక్ నిరోధక కో- ఆర్డినేషన్ కమిటీ జాయింట్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా సరిహద్దుల్లో నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి మాదక ద్రవ్యాలను అరికట్టాలన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, డీఎస్పీ రాములు, డీఎంహెచ్ఓ కోటాచలం, డీపీఓ యాదయ్య పాల్గొన్నారు.

## గడప గడపకూ అయోధ్య రాముడి అక్షింతలు

తలంబ్రాలతో ధర్మ జాగరణ కమిటీ సభ్యురాలు అలివేలు మంగ

నాగారం, డిసెంబర్ 20 : అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మండలంలోని ప్రతి గడపకు అందించనున్నట్లు ధర్మ జాగరణ కమిటీ సభ్యురాలు జక్కుల అలివేలు మంగ తెలిపారు. అయోధ్య రాముడి అక్షింతలు బుధవారం మండలానికి చేరుకున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అక్షింతలకు ఫణిగిరి రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపి మండలంలోని 14 గ్రామాలకు 14 కలశాలను పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ 22న ఆయా పంచాయతీల నుంచి ఐదుగురు వచ్చి ఫనిగిరి రామాలయం నుంచి అక్షింతలు తీసుకెళ్లి గ్రామాల్లో పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

## అక్రమాలపై ఉక్కుపాదం : డీఎస్పీ

తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ నాగభూషణం

తుంగతుర్తి, డిసెంబర్ 20 : పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా అలాగే మాదక ద్రవ్యాల రావాణా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ రామకోటి సుధాకర్, నాగరాజు, వెంకన్న, రవి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చిట్యాల, డిసెంబర్ 20 : విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ భారత్ పై తల్లిదండ్రులకు అర్థమయ్యేలా వివరించాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. చిట్యాలలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో బుధవారం హైదరాబాద్‌లోని కేంద్రియ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ చెందిన శాస్త్రవేత్తలు ఏనుగు అమరేందర్‌రెడ్డి, బాసుదేబ్ సర్కార్, కేప గోపీనాథ్ విద్యార్థులకు స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇళ్లలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులను ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే లాభాలను తెలియజేయాలని అన్నారు. సందర్భంగా విద్యార్థులకు ప్రశ్నలకు నివృత్తి చేశారు. గట్టు అలెగ్జాండర్, ఎండీ జమీరుద్దీన్ పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లల సర్వే

పెదనెమిలలో సర్వే చేస్తున్న సీఆర్పీ రవీందర్

నూతనకల్, డిసెంబర్ 20 : బడి బయట ఉన్న పిల్లల వివరాలను పెదనెమిల క్లస్టర్ సీఆర్పీ కనకం రవీందర్ సేకరిస్తున్నారు. బుధవారం మండలంలోని పెదనెమిల గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. వచ్చే నెల 14 వరకు సర్వే జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంపుతో పాటు బడీడు పిల్లలను బడిలో చేర్పించేలా చూసేందుకే సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

దుస్తులను అందుకున్న క్రీడాకారులు

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 20 : ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖోఖో టీమ్ క్రీడాకారులకు మండల పరిధిలో బాలెంల గ్రామానికి చెందిన శివరాత్రి భిక్షం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శేఖర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్రీడాకారులు అండర్-14 విభాగంలో ఈ నెల 2న ఆసీఫాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వారికి ప్రోత్సాహకరంగా బుధవారం బాలెంల గ్రామ పాఠశాలలో దుస్తులను అందజేశారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

కోదాడ రూరల్, డిసెంబర్20: స్కూటీలో గంజాయిని తరలిస్తుండగా బుధవారం పట్టణ పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి అర కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రాములు తెలిపారు. పట్టణానికి చెందిన ఆవిడి రాఘువ, వీరసాయిరెడ్డి, గంధం సునీల్ గంజాయికి అలవాటు పడ్డారు. కొంత కాలంగా ఆంధ్ర ప్రాంతం నుంచి వారు గంజాయిని కొనుగోలు చేసి సేవిస్తున్నారు. మిగిలిన గంజాయిని ప్యాకెట్లలో నింపి ఒక్కొక్కటి రూ.500కు విక్రయిస్తున్నట్లు సీఐ చెప్పారు. స్కూటీలో గంజాయి ప్యాకెట్లతో వెళ్తుండగా హుజూర్‌నగర్ రోడ్డులోని ఫ్లైవర్ వద్ద తనిఖీలు చేపట్టి గంజాయి స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## ఎమర్జెన్సీని తలపిస్తున్న బీజేపీ సర్కారు : జూలకంటి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

బొడ్రాయిబజార్, డిసెంబర్ 20 : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌ను సొంత పార్టీ కార్యాలయంలా వాడుకుంటూ బిల్లులు, చట్టాలపై చర్చ లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం సరికాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం తీరు ఎమర్జెన్సీని తలపించేలా ఉన్నదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ దాని మిత్రపక్షాలను ప్రజలు ఓడించడం ఖాయమన్నారు. పార్లమెంట్ నుంచి ప్రతిపక్ష పార్టీల ఎంపీలను బహిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ 22న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, సగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ గ్రీవెన్స్

కోదాడటౌన్/ రూరల్, డిసెంబర్ 20: పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్న గ్రీవెన్స్‌డేను ప్రజలు సద్వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ మల్లెల శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## 'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

మునగాల, డిసెంబరు 20: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. బుధవారం రాళ్లబాయి బజార్‌లోని అంగన్‌వాడీ కేంద్రం4లో మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సుకన్య సమృద్ధి యోజన, రుతుక్రమ పరిశుభ్రత, రాజ్యాంగం హక్కులు, పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ వినోద్, అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మఠంపల్లి, డిసెంబర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను డిమాండ్ చేశారు. బుధవారం పలువురు అంగన్‌వాడీ టీచర్లు సీఐటీయూలో చేరారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ రన్‌మియా, లింగమ్మ, నీలాబాయి, మంజుల, సంతోష్‌కుమార్, రాజ్యలక్ష్మి, సంతోష్, సంధ్యారాణి, నాగమణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## గుడిసె దగ్ధం

గరిడేపల్లి, డిసెంబర్ 20: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండలంలోని గడ్డిపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురేశ్, నాగేశ్ వేర్వేరు గదుల్లో నివసిస్తున్నారన్నారు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసెకు నిప్పు అంటుకోగా గుడిసె దగ్ధమైంది. బట్టలు, సామగ్రి, టీవీ, బియ్యం కాలిపోయి రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

## 'రాఘవయ్య జీవితం.. ఆదర్శం'

కోదాడ రూరల్, డిసెంబర్ 20: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమతం రాఘవయ్య జీవితం యువతకు ఆదర్శమని కోదాడ మండల సీపీఐ కన్వీనర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రాఘవయ్య వర్ధంతిని పురస్కరించుకొని తమ్మరలోని స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, కోటినారాయణ, పుల్లయ్య, జీ.వీ.రాజు, కోటేశ్వరావు, సుందరయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

మద్దిరాల, డిసెంబర్ 20 : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పాల్వాయి యాదయ్య అనారోగ్యంతో వారం రోజుల క్రితం మృతి చెందాడు. కుటుంబ సభ్యులను బుధవారం గ్రామస్తులు పరామర్శించి రూ.30 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, అంజయ్య, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

పూజల్లో పాల్గొన్న భక్తులు

మేళ్లచెర్వు, డిసెంబర్ 20: మండలంలోని వైష్ణవాలయాల్లో బుధవారం ధనుర్మాసోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం, అభిషేకాలు, కుంకుమార్చనలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా వేంకటేశ్వర స్వామివారికి సుప్రభాత, పవళింపు సేవలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

కోదాడటౌన్, డిసెంబర్ 20: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆ కళాశాలలో డిప్లమా ఫస్టియర్ విద్యార్థులకు, స్వాగత, థర్డ్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తి చేసి దేశవిదేశాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైజర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ గాంధీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతు బంధుకు దరఖాస్తులు

నూతనకల్, డిసెంబర్ 20 : అర్హులైన రైతులు రైతు బంధుకి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీబాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ధరణి పోర్టల్‌లో కొత్తగా పట్టా చేసుకున్న రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో దరఖాస్తు ఫామ్ జతచేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందించాలని తెలిపారు.

## పీఎన్ఎం జిల్లా కమిటీ

బొడ్రాయిబజార్, డిసెంబర్ 20 : తెలంగాణ ప్రజా నాట్య మండలి (పీఎన్ఎం) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా హుజూర్‌నగర్‌కు చెందిన దొంతగాని సత్యనారాయణ నియమితులయ్యారు. జిల్లా నూతన కమిటీని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ ప్రజా నాట్య మండలి సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి దూళిపాళ ధనుంజయ నాయుడు బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా తుంగతుర్తి నియోజక వర్గానికి చెందిన జంపాల మల్లయ్య, ఆఫీస్ బేరర్స్‌గా ఆర్.అన్నమ్మ, గురుస్వామి, ఎడెల్లి శ్రీకాంత్, అల్లిక లింగయ్య నియమితులయ్యారు.

## బ్లాస్టింగ్ ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీఓ

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

మేళ్లచెర్వు, డిసెంబర్ 20: మండల కేంద్ర శివారులోని సర్వే నంబర్ 874 భూమిలో కీర్తి సిమెంట్ పరిశ్రమ మంగళవారం అర్ధరాత్రి మైన్స్ బ్లాస్టింగ్ చేపట్టింది. దీంతో పక్కనే ఉన్న తమ పంట పొలాల్లో రాళ్లు పడుతున్నాయంటూ రైతులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. బుధవారం ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అక్కడికి చేరుకొని ఘటనా స్థలిలో రైతులతో మాట్లాడారు. ఆయన వెంట తాసీల్దార్ జ్యోతి, గిర్దావర్ వాసుదేవరావు ఉన్నారు.

## అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన సన్నిదానం

కోదాడ రూరల్, డిసెంబర్ 20: హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిదానం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది. బుధవారం గాలి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నవ కలశాభిషేకం, పూలాభిషేకం, పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సీతారాం సింగ్, అమినాబాద్ సర్పంచ్ కోటేశ్వరావు, పుల్లయ్య, చంద్రశేఖర్, సత్యనారాయణ, శేఖర్, రంగస్వామి, నాగరాజు, రవినాయక్, మాలధారులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న మాలధారులు, భక్తులు